అంతటా.. రక్షాబంధన్ వేడుకలు

కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో రాఖీ పండుగను సోమవారం ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అన్నాదమ్ములకు మహిళలు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి తమ ప్రేమానురాగాలను పంచారు. ప్రతి ఇంట్లోనూ పండుగ వాతావరణం నెలకొంది. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులకు మహిళా నాయకులు, కార్పొరేటర్లు తదితరులు రాఖీలు కట్టగా వారికి చీరలు కానుకగా అందజేశారు.

మియాపూర్ : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి రాఖీ కట్టిన మహిళలు

ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌రావుకు రాఖీ కడుతున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు, చీరలను అందజేసిన ప్రజాప్రతినిధులు

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

• ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 19 : అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌కు కార్పొరేటర్ సబీహా బేగం, బీఆర్ఎస్ మహిళా నేతలు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను కానుకగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... అన్నా చెల్లెళ్ల అనుబంధం గొప్పదని, అనాధిగా వస్తున్న సంప్రదాయలను గౌరవించుకోలన్నారు. నియోజకవర్గంలో సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

* కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్,మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డికి మహిళా నాయకులు, రాఖీ కట్టారు. వారు చీరలను కానుకగా అందజేశారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు రాఖీ కడుతున్న అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం, మహిళలు

దుండిగల్ : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు రాఖీలు కట్టిన బీఆర్ఎస్ మహిళా నాయకులు

దుండిగల్ : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు రాఖీ కడుతున్న దివ్యాంగురాలు

దుండిగల్ :కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణకు రాఖీకడుతున్న మేడ్చల్ జిల్లా జాగృతి నాయకురాలు మనోజ

బాలానగర్ : ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌కు రాఖీ కడుతున్న బీఆర్ఎస్ నాయకురాలు ఎడ్ల కవిత

అల్లాపూర్ : మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్‌గౌసుద్దీన్‌కు రాఖీ కట్టిన మహిళలు, చిత్రంలో కార్పొరేటర్ సబీహాబేగం

మియాపూర్ : ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న మహిళలు

బాలానగర్ : ఫతేనగర్ కార్పొరేటర్ సతీశ్ గౌడ్‌కు రాఖీ కడుతున్న సోదరీమణులు

ఎమ్మెల్యే కృష్ణారావుకు రాఖీ కడుతున్న సోదరి

శేరిలింగంపల్లి : బీఆర్ఎస్ నేత, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాకు రాఖీలు కడుతున్న మహిళా నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ : కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్‌కు రాఖీ కడుతున్న మహిళలు

మూసాపేట : రాఖీ కట్టిన మహిళలతో బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ నర్సింహయాదవ్‌కు రాఖీ కడుతున్న బీఆర్ఎస్ మహిళా శ్రేణులు

సోదరీమణులను రక్షించండి

మాదాపూర్, ఆగస్టు 19: రక్షాబంధన్‌ను పురస్కరించుకొని తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో సోమవారం సోదరీమణులను రక్షించండి.. అనే నినాదంతో ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అవెంట్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బలరాం బాబు, జనరల్ సెక్రటరీ రవి బూర, జాయింట్ సెక్రటరీ శ్రీ రాం ముప్పన్న, ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసియేషన్ టీఈఎఫ్ఏ అధ్యక్షుడు కుమార రాజ, ట్రెజరర్ సూర్య నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలపై అనేక చోట్ల లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి ప్రభుత్వాలు అన్ని విధాలా అండగా నిలిచేలా చట్టాలను తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో టీసీఈఐ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పార్కులను కాపాడాలని డీసీకి వినతి

కొండాపూర్, ఆగస్టు 19 : జీహెచ్ ఎంసీ పార్కు స్థలాలు కబ్జా కాకుండా కాపాడి, అక్రమ నిర్మాణాలను అరికట్టాలంటూ సోమవారం ప్రజావాణిలో శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ రజినీకాంత్‌రెడ్డికి కొండాపూర్ వాసులు విన్నవించారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని సఫారీనగర్‌లోని పార్కులు కబ్జాలకు గురవుతున్నాయని, కొద్ది పాటి స్థలాల్లో బహుళ అంతస్థుల భవన నిర్మాణాలను అక్రమంగా చేపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు, మాజీ వార్డు కమిటీ మెంబర్ జంగంగౌడ్ ఉన్నారు.

10 లక్షల విలువైన సీసీ కెమెరాల అందజేత

పేట్ బషీరాబాద్ పోలీసులకు రూ. 10 లక్షల విలువైన సీసీ కెమెరాలను అందజేస్తున్న దూలపల్లి ఐజెంట్ సంస్థ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్,ఆగస్టు 19 : నేరాలను నియంత్రించేందుకు పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే దిశగా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. దూలపల్లి ఐజెంట్ డ్రగ్ రీసెర్చ్ సొల్యూషన్ ప్రైవేట్ సంస్థ ప్రతినిధులు సుమారు రూ. 10 లక్షల విలువైన కమ్యూనిటీ సీసీ కెమెరాలను సోమవారం పేట్ బషీరాబాద్ పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు, సీఐ విజయ వర్ధన్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, సంస్థ నిర్వాహకులు రుద్రరాజ్ శ్రీనివాస్‌వర్మ, సౌమ్యరుద్రరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సతీశ్ అరోరా జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న అరోరా మిత్రమండలి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 19 : బీఆర్ఎస్ కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీశ్ అరోరా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీలో అరోరా మిత్రమండలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి... స్వీట్లు పంపిణీ చేశారు. ఆనంతరం శివనంద రిహాబిలేషన్ సెంటర్‌లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యశాల సీఈవో ఎన్.యేబు, అనంత్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు పులి మురళీ, పవన్, వెంకటేశ్, శరత్, శ్యామ్, శ్రీనివాసరాజు, శ్రీనివాస్‌చౌదరి, సత్యప్రకాశ్, ప్రకాశ్, నాగేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.

యాదయ్యకు ప్రెసిడెంట్ మెడల్ దక్కడం గర్వకారణం

హెడ్‌కానిస్టేబుల్ యాదయ్యను సత్కరిస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్‌కుమార్

మాదాపూర్, ఆగస్టు 19: మాదాపూర్ సీసీఎస్ హెడ్‌కానిస్టేబుల్ సీహెచ్ యాదయ్య రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డు ప్రకటించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. హఫీజ్‌పేట్ డివిజన్ హుడాకాలనీ లయన్స్‌క్లబ్ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్, హోప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం హెడ్‌కానిస్టేబుల్ సీహెచ్ యాదయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్ మాట్లాడుతూ .. హెడ్‌కానిస్టేబుల్ యాదయ్య చైన్ స్నాచర్లతో ఘర్షణ పడి కత్తిపోట్లకు గురైనప్పటికీ నిందితుడిని పట్టుకోవడం గొప్ప విషయమన్నారు.అనంతరం యాదయ్యకు జ్ఞాపికను అందజేసి రూ. 10 వేల ప్రోత్సాహకాన్ని అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ అధ్యక్షులు బసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి శాంతిభూషణ్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, గోవర్ధన్ గౌడ్, సందీప్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

రాంగ్‌రూట్‌లో వెళ్తున్న వాహనాల సీజ్

వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు

దుండిగల్, ఆగస్టు 19 : రాంగ్‌రూట్‌లో వాహనాలు నడుపుతూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్న వాహనదారులకు మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో పలువురు సిబ్బంది సోమవారం బాచుపల్లిలోని కోకాకోలా యూటర్న్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రాంగ్‌రూట్‌లో వస్తున్న 23 బైక్‌లతో పాటు రెండు ఆటోలను పట్టుకుని సీజ్ చేశారు. వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతోపాటు తదుపరి చర్యలకు పోలీసులకు అప్పగించారు. కార్యక్రమంలో ఎస్ ఐలు అనిల్,నవీన్‌తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ ఫొటోగ్రఫీ డే వేడుకలు

మాదాపూర్, ఆగస్టు 19: ఫొటో మనిషి హృదయభావాలను చూపి మధుర స్మృతులను అందిస్తుందని మియాపూర్ డిజిటల్ ఫొటో స్టూడియో అసోసియేషన్ అధ్యక్షుడు వాల్మీకి అన్నారు. ప్రపంచ 185 ఫొటోగ్రఫీ డేను పురస్కరించుకొని సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వాల్మీకి మాట్లాడుతూ .. ఫొటో చిరకాల జ్ఞాపకాలకు ప్రతీక అని అన్నారు. అనంతరం ఫోటోగ్రాఫర్‌లు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాజు, సెక్రటరీ విజయ్, జాయింట్ సెక్రటరీ గణేష్, ట్రెజరర్ అన్వర్‌ఖాన్ ఉన్నారు.

గాలిగోపురం నిర్మాణ పనులకు భూమిపూజ

శామీర్‌పేట, ఆగస్టు 19:ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత లభిస్తుందని ఆల య ప్రధానార్చకుడు మాధవశర్మ అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని అక్కన్న మాదన్న శ్రీవిష్ణు శివాలయం గాలిగోపురం నిర్మాణ పనులకు సోమవారం ఆలయ కమిటీ అడెపు ఉమా మహేశ్వరి, సభ్యులు భూమి పూజ చేశారు. ఆలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా గాలిగోపురాన్ని ఆధ్యాత్మకత ఉట్టిపడేలా నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఒకేషనల్ కోర్సులకు నేడు స్పాట్ అడ్మిషన్లు

ఘట్‌కేసర్,ఆగస్టు19: తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ (ఎదులాబాద్ బాలుర) గురుకుల (కైట్)ఇంజినీరింగ్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులకు మంగళవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.వేణుగోపాల్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఒకేషనల్ కోర్సులు టీ,హెచ్ఎం,ఎంఎల్‌టీలో పరిమితంగా ఉన్న సీట్లను ఈనెల 20న ఉదయం 11 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు. మార్చిలో ఉత్తీర్ణులై ఆసక్తిగల ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులు ఒరిజినల్ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

పేదల ఆరోగ్యానికి భరోసా.. సీఎంఆర్ఎఫ్

• శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబసభ్యులకు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఆగస్టు 19: ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గంలోని ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన 1.20 లక్షల విలువైన చెక్కులను సోమవారం బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే గాంధీ వివేకనందనగర్‌లోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి అనేక మందికి అండగా నిలిచిందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి ఎల్లమ్మబండకు చెందిన సంజీవ్‌కుమార్‌కు రూ. 60 వేలు, మహంకాళినగర్‌కు చెందిన నాగశేషుకు రూ. 60 వేలు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కుత్బుల్లాపూర్‌లో జోరు వాన.. లోతట్టు ప్రాంతాలు జలమయం

జీడిమెట్ల డివిజన్‌లో కురుస్తున్న వర్షం



కుత్బుల్లాపూర్ డివిజన్ న్యూ మాణిక్యనగర్ రోడ్‌నంబర్ 3లో ఇండ్లల్లోకి చేరిన వర్షపు నీరు

కుత్బుల్లాపూర్,ఆగస్టు 19 : కుత్బుల్లాపూర్‌లో సోమవారం మధ్యాహ్నం అరగంట పాటు వర్షం ఏకధాటిగా దంచికొట్టడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కుత్బుల్లాపూర్-గాజులరామారం సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్‌లో ప్రధాన వీధులు, కాలనీల్లో వర్షపు నీటితో నిండి ఇండ్లలోకి వెళ్లాయి. కుత్బుల్లాపూర్,జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బ్యాంకుకాలనీ,బాపునగర్, మాణిక్యనగర్, చింతల్, శ్రీనివాస్‌నగర్, వెంకన్న హిల్స్, కుత్బుల్లాపూర్ విలేజ్, శ్రీరామ్‌నగర్, జీడిమెట్ల విలేజ్, ఎన్‌సీఎల్ కాలనీలో ప్రధాన వీధుల్లో వర్షపు నీరు వరదలా పారింది. అరగంట పాటు దంచికొట్టిన వర్షంతో కాలనీల్లో రాకపోకలు నిలిచిపోయాయి.

కాలనీలు, బస్తీల అభివృద్ధే లక్ష్యం : జగదీశ్వర్‌గౌడ్

ఆదిత్యానగర్‌లో ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

మాదాపూర్, ఆగస్టు 19: కాలనీలు, బస్తీల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యానగర్‌లో సోమవారం స్థానిక నాయకులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందన్నారు. మాదాపూర్ డివిజన్‌ను అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం బస్తీలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

భవన నిర్మాణాలకు అనుమతి తీసుకోవాలి : డీసీ

మల్కాజిగిరి, ఆగస్టు 19: భవన నిర్మాణాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్‌లో ప్రజావాణిలో సమస్యలపై స్థానికులు ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా డీసీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీ రాజు, ఏఎంసీ నరసింహారెడ్డి, ఏసీపీ సాంబయ్య, ఈఈ శ్రీకాంతి, తదితరులున్నారు.

సామాజిక సేవలో అగ్రస్థానంలో లయన్స్‌క్లబ్‌లు

కాప్రా, ఆగస్టు 19: సామాజిక సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్‌లు అగ్రభాగాన నిలుస్తాయని లయన్స్ డిస్ట్రిక్ట్ 320-సీ గవర్నర్ వెల్లేల కృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం కాప్రా సాకేత్‌లోని ఓ ఫంక్షన్‌హాలులో జరిగిన డిస్ట్రిక్ట్ 320-సీకు ఎన్నికైన నూతన జిల్లా కార్యవర్గం ఇన్‌స్టలేషన్ (ప్రమాణస్వీకారం) సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని లయన్స్ సంస్థల ద్వారా సేవలు చేసే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇన్‌స్టలేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అంతర్జాతీయ డైరెక్టర్ బాబురావు, ఇన్‌స్టలేషన్ అధికారిగా సునీల్‌కుమార్, విశిష్టఅతిథులుగా దీపక్‌భట్టాచార్య, నరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, కే.హరీష్‌రెడ్డి,మల్టీపుల్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు, లయన్స్‌క్లబ్‌ల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 బీరువాలు, 30 కుట్టుమిషన్లు, అంధులకు దారి చూపే చేతికర్రలను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

ఘనంగా అమ్మవారల 28వ ప్రతిష్ఠాపనోత్సవం

బాలానగర్, ఆగస్టు 19 : ఫతేనగర్ జవహర్‌నగర్‌కాలనీలోని కనకదుర్గా దేవి, శీతలాదేవి, కాళికాదేవి ఆలయంలో అమ్మవార్ల 28వ ప్రతిష్ఠాపన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం శ్రావణ శుద్ధ పౌర్ణమి రోజున ఆలయ పూజారి దోర్భల కాశీనాథ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. శ్రావణమాసంలో అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని పూజారి తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, ఆగస్టు 19: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవా రం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. శివభక్తులు అధిక సంఖ్యలో కీసరగుట్టకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి : కార్పొరేటర్

చర్లపల్లి, ఆగస్టు 19: అన్ని వర్గాల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తున్నామని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో బంజార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ పండుగకు ఆమె హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహకులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, పలు పార్టీల నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, నిర్వాహకులు సంజీవ్‌నాయక్, మహేందర్‌నాయక్, బాలు నాయక్, సంతోష్ నాయక్, రాజన్న నాయక్, జయరాం నాయక్, భిక్షపతి నాయక్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.